డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వినతిపత్రం ఇస్తున్న బీసీ సంఘం నేతలు

హాస్టళ్లలో సిబ్బందిని పెంచాలి

- విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో బీసీ నేతల చర్చలు

ముషీరాబాద్, సెప్టెంబర్ 25 (విజయ క్రాంతి): బీసీ, ఎస్సీ, ఎస్టీ కాలేజీ హాస్టళ్లలో సిబ్బంది, సీట్ల కొరతను వెంటనే పరిష్కరించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కోరారు. ఈ మేరకు శుక్రవారం బీసీ నేతలతో కలిసి డిప్యూటీ సీఎంతో చర్చించారు. ప్రతి హాస్టల్‌కు అటెండర్, వాచ్‌మన్, కమాటి, కుక్లను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రతి 25 మందికి ఒక అదనపు వర్కర్‌ను నియమించాలని, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టును గ్రేడ్ 1గా అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కాలేజీ హాస్టళ్లలో 10శాతం సీట్లు పెంచడంతోపాటు కొత్తగా 100 హాస్టళ్లు, 50 బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నీల వెంకటేష్, పగిళ్ల సతీష్, సి. రాజేందర్, అంజి గౌడ్, నరేష్ గౌడ్, శివకుమార్‌యాదవ్, బలరాం, కె. వంశీ తదితరులు పాల్గొన్నారు.

రూ.32.28 కోట్ల నకిలీ ఐటీసీ మోసం

- ముసీరాబాద్‌లో కీలక నిందితుడి అరెస్ట్

హైదరాబాద్ సిటీ బ్యూరో, సెప్టెంబర్ 25 (విజయక్రాంతి): హైదరాబాద్‌లో భారీ నకిలీ ఇన్పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసం వెలుగులోకి వచ్చింది. రూ.32.28 కోట్ల విలువైన ఐటీసీని అక్రమంగా పొందిన కేసులో.. ముసీరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తిని సీజీఎస్టీ సికింద్రాబాద్ కమిషనరేట్ అధికారులు అరెస్ట్ చేశారు. నకిలీ ఇన్వాయిస్‌ల ద్వారా ఐటీసీని పొందుతున్న వ్యవహారంపై సీజీఎస్టీ యాంటీ ఎవేషన్ విభాగం అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా టీఎంటీ బార్లు, స్టీల్ పైపులు, ట్యూబుల వ్యాపారం చేస్తున్న నిందితుడి కంపెనీ.. అసలు ఉనికిలో లేని, కార్యకలాపాలు నిర్వహించని, లేదా జీఎస్టీ రిజిస్ట్రేషన్ రద్దైన సంస్థల నుంచి ఇన్వాయిస్‌లు పొందినట్లు అధికారులు గుర్తించారు. అధికారులు నిర్వహించిన ఫీల్ వెరిఫికేషన్‌లో.. ఆయా సంస్థలు తమ రిజిస్టర్ చేసిన చిరునామాల్లో ఎలాంటి వాస్తవ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడం లేదని తేలింది. వాస్తవంగా సరుకులు అందుకోకుండానే నకిలీ ఇన్వాయిస్ల ఆధారంగా ఐటీసీని పొందినట్లు దర్యాప్తులో గుర్తించారు. ఆ ఐటీసీని జీఎస్టీ బకాయిల చెల్లింపునకు ఉపయోగించినట్లు అధికారులు తెలిపారు. దీంతో గురువారం నిందితుడిని అరెస్ట్ చేశారు. అనంతరం డ్యూటీ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా.. 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ విధించారు. కేసులో మరింత దర్యాప్తు కొనసాగుతోందని సీజీఎస్టీ అధికారులు వెల్లడించారు.

यूनियन बैंक ऑफ इंडिया
भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ

BDL క్యాంపస్ శాఖ
కాంచన్‌బాగ్, హైదరాబాద్,
తెలంగాణ–500058

స్వాధీనతా ప్రకటన
[రూల్–8(1)] (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, BDL క్యాంపస్** శాఖ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (సెకండ్) యాక్ట్, 2002 (యాక్ట్ నం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 11,25,421.44 (పదకొండు లక్షల ఇరవై ఐదు వేల నాలుగు వందల ఇరవై ఒక్క రూపాయల నలభై నాలుగు పైసలు మాత్రమే)** లను తిరిగి చెల్లించవల్సిందిగా **రుణగ్రహీతలు: 1(a) శ్రీ సయ్యద్ అజీజుద్దీన్ (అప్లికెంట్),** ఇంటి నం. 18–14–37, GM నగర్, ఫైసల్‌బండ, హైదరాబాద్, తెలంగాణ–500058 మరియు **1(b) శ్రీ సయ్యద్ హఫీజుద్దీన్ (కో–అప్లికెంట్),** ఇంటి నం. 18–14–37, GM నగర్, ఫైసల్‌బండ, హైదరాబాద్, తెలంగాణ–500058లను కోరుతూ **02–07–2026** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు.
రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత సదరు రూల్స్‌లోని రూల్8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 (4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **21 సెప్టెంబర్, 2026**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **రూ. 11,25,421.44 (పదకొండు లక్షల ఇరవై ఐదు వేల నాలుగు వందల ఇరవై ఒక్క రూపాయల నలభై నాలుగు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, BDL క్యాంపస్ శాఖ యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధలను గమనించాల్సిందిగా రుణగ్రహీతకు తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరణ
తెలంగాణ–500058, హైదరాబాద్, ఫైసల్‌బండ, GM నగర్ వద్దగల 110 చ.గజాలు లేదా 91.97 చ.మీటర్ల విస్తీర్ణం, గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగిన నం. 18–14–37గల నివాస ఇల్లు యావత్తూ మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ఇం.నం. 18–14–38, దక్షిణం: ఇం.నం. 18–14–36, తూర్పు: లేన్ మరియు ఇం.నం. 18–14–38, పడమర: పొరుగువారి ఇల్లు.

తేది: 21–09–2026, ప్రదేశం: హైదరాబాద్ **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

CREDIT SAISON INDIA

నమోదిత చిరునామా: Kisetsu Saison ఫైనాన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, ఇండిక్యూబ్ లెక్సింగ్టన్ టవర్, మొదటి అంతస్తు, తవరికెరె మెయిన్ రోడ్, S.G.పాల్య, బెంగళూరు, కర్ణాటక–560029.
శాఖ చిరునామా: Kisetsu Saison ఫైనాన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, 1వ అంతస్తు, R83, 4వ మెయిన్ రోడ్, AD బ్లాక్, అన్నాసాగరం, చెన్నై–600040

స్వాధీనతా ప్రకటన

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు Kisetsu Saison ఫైనాన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని రూల్ 8 (1) పాటింపు క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు/లు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా ప్రతి ఖాతాకు ఎదురుగా తెలిపిన ప్రకారం మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా సంబంధిత రుణగ్రహీత/లను కోరుతూ ప్రతి ఖాతాకు ఎదురుగా తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు/లు జారీ చేశారు. రుణగ్రహీత/లు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 (4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తి/ఆస్తులను ప్రతి ఖాతాకు ఎదురుగా తెలిపిన తేదీలలో స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తి/ఆస్తులతో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తి/ఆస్తులతో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు రుణ ఒప్పందం ప్రకారం మొత్తం మరియు దానిపై వడ్డీ కొరకు Kisetsu Saison ఫైనాన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధలను గమనించాల్సిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

క్ర. సం.	లోన్ అగ్రిమెంట్ నం.	రుణగ్రహీత/ సహ–రుణగ్రహీత/హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేది & మొత్తం	స్వాధీనతా తేది & రకం
1.	14922762	1. శ్రీమతి సుమన్ వర్మ, 2. శ్రీ సంజయ్ వర్మ, 3. ది స్టైలిష్ మానిక్విన్ దాని యజమాని సుమన్ వర్మ	09-07-2026 & Rs. 26,90,043/- (ఇరవై ఆరు లక్షల తొంభై వేల నలభై మూడు రూపాయలు మాత్రమే)	25.09.2026 & లాంఛనప్రాయ స్వాధీనం

స్థిరాస్తుల వివరణ: హైదరాబాద్, GHMC మూసారాంబాగ్ వద్దగల వార్డు నం. 16, బ్లాక్ నం.11లో సర్వే నం. 26లో ప్లాట్ నం. 175లో మున్సిపల్ నం. 16–11–511/డి/175 కలిగిన ఆవరణలో 29.21 చ.గజాలు లేదా 24.41 చ.మీటర్ల (306.0 చ.గజాల మొత్తంలో) విస్తీర్ణపు భూమి అవిభాజ్యవాటాతో వేదాంత్ ప్లాజాలో కామన్ ఏరియాలు మరియు స్కూటర్ పార్కింగ్ కలుపుకుని 905.0 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో మున్సిపల్ నం.16–11–511/D/175/203, (PTIN.No.1041612866) కలిగిన 2వ అంతస్తు, ఫ్లాట్ నం. S–3 (203) కలిగిన ఆస్తి యావత్తూ మరియు **సరిహద్దులు:** ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఖాళీ, పడమర: ఖాళీ, ఉత్తరం: ఖాళీ, దక్షిణం: కారిడార్ మరియు ఫ్లాట్ నం.S–2 (202). **భూమి సరిహద్దులు:** తూర్పు: ప్లాట్ నం. 176, పడమర: 30'–0"వెడల్పు రోడ్డు, ఉత్తరం: 30'–0"వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం. 174.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 26–09–2026
అధీకృత అధికారి
(Kisetsu Saison ఫైనాన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్)

PRUDENT ARC LIMITED
రిజిస్టర్డ్ & కార్పొరేట్ ఆఫీస్: 611, D మాల్, ప్లాట్ నం. A–1, నేతాజీ సుభాష్ ప్లేస్, పిటంపురా, న్యూ ఢిల్లీ, Tel: +91-11-45320000 | Eamil Id: info@prudentarc.com
CIN: U74900DL2011PLC225445

అనుబంధం IV (రూల్ 8(1) చూడండి) స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై చట్టంగా రిఫర్ చేయబడుతుంది) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సంబంధిత ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దాని సామర్థ్యంతో వ్యవహరిస్తున్న **ప్రూడెంట్ ARC లిమిటెడ్** అధీకృత అధికారియగు దిగువ సంతకందారు నిర్దిష్ట కాలవ్యవధిలోగా బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత(లు)/ సహ–రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)లను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీ చేశారు. సెక్యూరిటీ ఇంటరెస్ట్‌తో సహా ఫైనాన్షియల్ అస్సెంట్స్ చట్టంలోని సెక్షన్ 5లోని నిబంధనల క్రింద అసైనర్ ద్వారా సంబంధిత ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దాని సామర్థ్యంతో వ్యవహరిస్తున్న **ప్రూడెంట్ ARC లిమిటెడ్** పేరున కేటాయించబడినవి. అటువంటి అసైన్‌మెంట్ విధానం ద్వారా ప్రూడెంట్ ARC లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ అధీనంలో ఉంది. మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు మరియు బకాయి రాబట్టుకొనుటకు హక్కును కలిగిఉన్నారు.
రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) నిర్దిష్ట కాలవ్యవధిలోగా బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుని దిగువ ఇందులో వివరించిన సెక్యూర్డ్ ఆస్తి (లు)ని సంబంధిత ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దాని సామర్థ్యంతో వ్యవహరిస్తున్న **ప్రూడెంట్ ARC లిమిటెడ్** అధీకృత అధికారియగు దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)లకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.
సెక్యూర్ ఆస్తి (లు)తో ఏ విధమైన లావాదేవీలు నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు వర్తించు వడ్డీ, వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో సహా సంబంధిత ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దాని సామర్థ్యంతో వ్యవహరిస్తున్న **ప్రూడెంట్ ARC లిమిటెడ్** చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) లను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధలను గమనించాల్సిందిగా రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)లకు తెలియజేయడమైనది.

క్రమ సంఖ్య	రుణగ్రహీత (లు) / సహ- రుణగ్రహీతలు/ తనఖాదారు/ హామీదారుల పేరు & LAN	డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం	సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తులు)	స్వాధీనతా తేదీ
1	KGN నర్సరీ (రుణగ్రహీత) ABEDABE (సహ–రుణగ్రహీత–1) & ఎండి. షఫీ మియా (సహ–రుణగ్రహీత–2) / HCFMBNSEC00001032405	(17–06–2026) 27–05–2026 తేదీ నాటికి రూ. 13,42,235	నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం పాలెం గ్రామం వద్దగల ఇంటి నం. 8–122 యొక్క సెటిల్‌మెంట్ డీడ్ యొక్క రిజిస్ట్రేషన్ చూపించే ప్లాన్. లింక్ డాక్యుమెంట్ 1075/2019, ఇంటి నం. 8–122, మొత్తం విస్తీర్ణం 67.55 చ.గజాలు లేదా 96.90 చ.మీటర్లు. **తనఖాపెట్టిన ఆస్తి సరిహద్దులు:** తూర్పు: చాంద్‌బీ, పడమర:మహబూబ్ అలీ, ఉత్తరం: గావలపెద్ద జంగయ్య, దక్షిణం:సి.సి.రోడ్డు.	22/09/2026
2	లక్ష్మీ చెన్నకేశవ స్వామి సిమెంట్ బ్రిక్స్ (రుణగ్రహీత) చింతల శేఖర్ (సహ–రుణగ్రహీత–1) & చింతల అంజమ్మ (సహ–రుణగ్రహీత–2) / HCFMBNSEC00001029908	(17–06–2026) 27–05–2026 తేదీ నాటికి రూ. 15,44,331	సంబంధిత సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ అధికార పరిధిలో మహబూబ్‌నగర్ జిల్లా, రాజంపేట గ్రామం వద్దగల మొత్తం విస్తీర్ణం 118.80 సెంట్లు సమానమైన విస్తీర్ణం 99.32 Ares 1069.2 చ.గజాలు, సర్వే నం.2లో సర్వే నం. 1/పార్ట్ వ్యవసాయ భూమి యావత్తూ, మరింత పూర్తిగా వివరించబడినది: **సరిహద్దులు:** తూర్పు: చంద్రశేఖర్ వ్యవసాయ భూమి, పడమర: పొలాలకు వెళ్ళే రోడ్డు, ఉత్తరం: ప్రభుత్వ భూమి, దక్షిణం: సర్వే నం. 18.	23/09/2026
3	వెంకటేశ్వర కిరాణం (రుణగ్రహీత), వెంకటేశ్వర్లు కొన్యాల (సహ–రుణగ్రహీత–1) & కొన్యాల శివరాణి (సహ–రుణగ్రహీత–2) / UGMBNMS0000029055	(17–06–2026) 27–05–2026 తేదీ నాటికి రూ. 6,27,214	రిజిస్ట్రేషన్ జిల్లా మహబూబ్‌నగర్, సబ్ జిల్లా కల్వకుర్తి 52.66 చ.గజాల విస్తీర్ణం, ప్లాట్ నం. 25 పడమర భాగం, సర్వే నం. 390,392,394,391/A,391/AA విస్తీర్ణపు భూమిలోగల కొట్ర గ్రామం, వెల్దండ మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా వద్దగల 52.66 చ.గజాలు = 44.02 చ.మీటర్ల విస్తీర్ణం కలిగిన సర్వే నం. 390,392,394,391/A,391/AAతో ఖాళీ ఇంటి ప్లాట్ నం. 20 యొక్క ఏకైక మరియు పూర్తి యజమాని మరియు శాంతియుత స్వాధీనదారు దీనిలో తనఖాదారు (లు) మరియు **సరిహద్దులు:** ఉత్తరం: హైదరాబాద్ నుండి శ్రీశైలం రోడ్డు, దక్షిణం: 25 అడుగుల రోడ్డు, తూర్పు: ప్లాట్ నం. 25 తూర్పు భాగం, పడమర: ప్లాట్ నం. 26	22/09/2026

తేది: 26–09–2026
ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి,
ప్రూడెంట్ ARC లిమిటెడ్

డబ్బులు కేంద్రానివి.. సోకులు రాష్ట్ర ప్రభుత్వనివా?

- నాకు తెలియకుండా ప్రారంభోత్సవాలు, నిర్ణయాలా?
- ఎంపీ రఘునందన్‌రావు

DISTRICT DEVELOPMENT CO-ORDINATION

మెదక్ కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ రఘునందన్‌రావు

మెదక్, సెప్టెంబర్ 25(విజయ క్రాంతి) : పైసలు కేంద్రానివి.. సోకులు రాష్ట్ర ప్రభుత్వానివా.. ఎంపీకి తెలియకుండా ప్రారంభోత్సవాలు, నిర్ణయాలా అని అధికారులపై మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశానికి ఎంపీ రఘునందన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతిని శాఖల వారీగా సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల కింద జిల్లాకు మంజూరైన నిధులు, చేపట్టిన పనులు, పూర్తయిన పనులు, పురోగతిలో ఉన్న పనులు, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను ఎంపీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూర్చే పథకాలఅమలులో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్యం, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు తదితర సౌకర్యాలపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఎంపీ సూచించారు. రామ్ జీ బి వి పథకం ద్వారా చేపడుతున్న పనులు నాణ్యతా ప్రమాణాలతో ఉండేలా చూడాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులు ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించేలా ప్రణాళికాబద్ధంగా ఉండాలని సూచించారు. విద్యా రంగంపై సమీక్షిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యార్థుల హాజరు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. తాగునీటి పథకాల పురోగతిని సమీక్షించిన ఎంపీ, ప్రతి గ్రామానికి సురక్షితమైన తాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు లక్ష్యాలను చేరుకుంటాయని ఎంపీ రఘునందన్‌రావు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా జిల్లాకు అందుతున్న నిధు లను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ అధికారుల సమన్వయంతో పథకాలు ప్రజలకు అందేలా చూడలన్నారు. సమావేశంలో డీఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఎఫ్ఓ జోజి, జిల్లా స్థాయి అధికారులు, దిశా కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఎస్టీయూటీఎస్‌కు 80 వసంతాలు

- రేపు నాగోల్‌లో 'వైభవోత్సవం'
- హాజరుకానున్న సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, స్పీకర్ ప్రసాద్, మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్ సెప్టెంబర్ 25 (విజయక్రాంతి) : స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (ఎస్టీయూ టీఎస్) ఆవిర్భవించి 80 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 27న '80 వసంతాల వైభవోత్సవం' వేడుక నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జీ సదానందంగౌడ్, ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ హాల్‌లో జరిగే ఈ వేడుకకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, పలువురు ఎమ్మెల్యేలు, విద్యాశాఖ అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే 1946లో ఆవిర్భవించిన ఎస్టీయూ, దేశంలో ప్రభుత్వ గుర్తింపుపొందిన తొలి ఉపాధ్యాయ సంఘంగా ప్రత్యేక చరిత్ర ఉందని గుర్తు చేశారు. 8 దశాబ్దాలుగా ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం, విద్యారంగ అభివృద్ధి కోసం సంఘం నిరంతరం కృషి చేస్తూ, అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతో పాటు విద్యా ప్రమాణాల మెరుగుదల, వృత్తిపరమైన గౌరవం, సామాజిక బాధ్యత వంటి అంశాల్లో సంఘం తనదైన పాత్ర పోషించిందన్నారు. 80 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని స్మరించుకుంటూ, భవిష్యత్తు కార్యాచరణపై ఈ వేడుకల్లో చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఉపాధ్యాయులు, సంఘ నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారని తెలిపారు. సుమారు 10,000 మంది ఉపాధ్యాయులు వేడుకలో పాల్గొననున్నట్లు వెల్లడించారు.

సీఈసీ ఎంపికలోనే బీజేపీ కుట్ర

- సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలి
- ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (విజయక్రాంతి): కేంద్ర ఎన్నికల సంఘం, సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశవ్యాప్తంగా సీఈసీ రాజీనామా చేయాలనే డిమాండ్ వినిపిస్తోందని, బీజేపీ తన రాజకీయ ప్రయోజనాల కోసమే ఆయన్ను ఆ పదవిలో కూర్చోబెట్టిందని ఆరోపించారు. గతంలో సీఈసీని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సభ్యుడిగా ఉన్న కమిటీ ఎంపిక చేసే సాంప్రదాయం ఉండేదని చామల గుర్తుచేశారు. అయితే, ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇద్దరూ కావాలనే సీజేఐని ఆ ప్రక్రియ నుంచి తప్పించారని విమర్శించారు. సెలెక్షన్ ప్రాసెస్ నుంచే ఎన్నికల కమిషనన్‌ను బీజేపీ తమ ఆధీనంలో పెట్టుకుందని మండిపడ్డారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును తొలగించే కుట్ర జ్ఞానేశ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతోందని ఆరోపించారు. ఫామ్ 6 ద్వారా దేశవ్యాప్తంగా ఏకంగా 13కోట్ల ఓట్లను తొలగించారని,వారికి తిరిగి ఓటు హక్కు పొందే అవకాశం కూడా ఇవ్వడం లేదన్నారు. హర్యానా ఎన్నికల వివాదంలో రాహుల్‌గాంధీ సీసీటీవీ ఫుటేజ్ అడిగినా ఇవ్వకుండా ఎందుకు దాచారని ప్రశ్నించారు. అలాగే కర్ణాటకలోని మహదేవపురలో లక్షకు పైగా బల్క్ ఓట్లను నమోదు చేసి, ఫొటోగ్రాఫ్‌లను మార్చేశారని మండిపడ్డారు. దేశంలోఎప్పటికీ తమదే అధికారం కొనసాగాలని మోడీ,అమిత్ షా భ్రమపడుతున్నారని, దీని కోసం సెక్యులర్ దేశాన్ని భ్రష్టు పట్టించారని చామల ధ్వజమెత్తారు. ప్రస్తుతం జరుగుతున్న ఓట్ల తొలగింపు ప్రక్రియను నిలిపివేయాలని, ఇటీవల జరిగిన ఎన్నికలపై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు స్వయంగా జోక్యం చేసుకుని రాజ్యాంగాన్ని పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్యే అరెకపూడికి సమన్లు

- సాహితీ ఇన్‌ఫ్రా కేసులో ఈడీ దర్యాప్తు ముమ్మరం
- రూ.842 కోట్ల స్కాం జరిగినట్లు గుర్తింపు
- రూ.2.1 కోట్ల అనుమానాస్పద లావాదేవీలపై ఆరా
- ఈనెల 27న విచారణకు రావాలని ఆదేశం
- రాజకీయ వర్గాల్లో కలకలం

హైదరాబాద్ సిటీ బ్యూరో, సెప్టెంబర్ 25(విజయక్రాంతి): తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన 'సాహితీ ఇన్ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్' మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తు ముమ్మరం చేసింది. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి సమన్లు జారీ చేసింది. సాహితీ ఇన్ఫ్రా సంస్థ నుంచి ఆయన బ్యాంకు ఖాతాలకు సుమారు రూ.2.1 కోట్లు మళ్లినట్లు దర్యాప్తులో ప్రాథమికంగా గుర్తించారు. దీనికి సంబంధించి ఈనెల 27న విచారణకు హాజరుకావాలని ఈడీ ఆదేశించింది. ఈ వ్యవహారం వెనుక ఏవైనా వ్యాపార లావాదేవీలున్నాయా? నిధుల బదిలీకి కారణాలు? అందుకు ఏమైనా ఒప్పందాలు, పత్రాలు ఉన్నాయా? అనే కోణంలో ఈడీ వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.

రూ.248 కోట్ల నుంచి రూ.842 కోట్లకు స్కాం

సాహితీ ఇన్ఫ్రా కేసులో తొలుత రూ.248 కోట్ల మేర మోసం జరిగినట్లు ప్రచారం జరిగింది. అయితే ఈడీ దర్యాప్తులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చాయి. మొత్తం విలువ రూ.842 కోట్లకు చేరినట్లు ఈడీ గుర్తించింది. ప్రీలాంచ్ ఆఫర్ల పేరుతో ప్లాట్లు, విల్లాలు విక్రయిస్తామని నమ్మబలికి కొనుగోలుదారుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేశారని, ఆ తర్వాత ఆయా ప్రాజెక్టులను పూర్తి చేయకుండా సంస్థ యాజమాన్యం మోసం చేసింది. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రూ.173 కోట్ల ఆస్తులు అటాచ్, 56 బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్

నిందితులు బినామీ పేర్లతో కొనుగోలు చేసిన రూ.173 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఇందులో మొదటి విడతలో రూ.161.50 కోట్లు, రెండో విడతలో రూ.12.6 కోట్ల విలువైన స్థిర, చర ఆస్తులున్నట్లు అధికారులు వెల్లడించారు. అలాగే అక్రమ లావాదేవీలతో సంబంధం ఉన్నట్లు గుర్తించిన 56 బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేశారు. 2018–2020 మధ్య కాలంలోనే రూ.50 కోట్లు నగదు రూపంలో వసూలు చేశారని, రూ.126 కోట్లు సంస్థ ఎండీ బి. లక్ష్మీనారాయణ, మాజీ డైరెక్టర్ సందు పూర్ణచంద్రరావు తమ సొంత, కుటుంబ సభ్యుల ఖాతాలకు మళ్లించినట్లు ఈడీ వెల్లడించింది.

2024లోనే సంస్థ ఎండీ అరెస్టు

సంస్థ ఎండీ బి. లక్ష్మీనారాయణను ఈడీ అధికారులు 2024 సెప్టెంబర్‌లోనే అరెస్టు చేశారు. అంతే కాకుండా ఈ సంస్థ ప్రకటనల్లో నటించిన ప్రముఖ టాలీవుడ్ నటుడు జగపతిబాబును కూడా ఈడీ గతంలో సాక్షిగా విచారించి వాంగ్మూలం నమోదు చేసింది. తెలంగాణ పోలీసులు నమోదు చేసిన పలు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ.. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసింది. ఈ కేసులో హైదరాబాద్‌లోని ఎం ఎస్ జే కోర్టులో ఇప్పటికే ప్రాసిక్యూషన్ ఫిర్యాదులను (చార్జిషీట్) దాఖలు చేసింది. తాజాగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి సమన్లు జారీ కావడంతో రాజకీయంగా కలకలం రేపింది.

టీడబ్ల్యూయూకు కాంగ్రెస్ మద్దతు

- టీ పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్
- బొంతు రామ్మోహన్‌కు కీలక బాధ్యతలు

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (విజయ క్రాంతి): తెలంగాణ ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అక్టోబర్ 9న జరగనున్నఈ ఎన్నికల్లో 'తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్' (టీడబ్ల్యూయూ–44522)కు కాంగ్రెస్ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ మేరకు పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు, జిల్లాల అధ్యక్షులకు సమాచారం అందించారు. టీడబ్ల్యూయూ కాంగ్రెస్‌కు అనుబంధంగా పనిచేస్తోందని తెలిపారు. తమతమ నియోజకవర్గాల పరిధిలోని ఆర్టీసీ డిపోలలో టీడబ్ల్యూయూకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ మేరకు ఆర్టీసీ ఎన్నికలు, స్థానిక నేతల మధ్య సమన్వయకర్తగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌ను నియమిస్తున్నట్లు పార్టీ స్టేట్ చీఫ్ వెల్లడించారు. బొంతు రామ్మోహన్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, ఆర్టీసీ కార్మికులు కలిసి పనిచేసి టీడబ్ల్యూయూ విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అన్ని జిల్లాల సిటీ కాంగ్రెస్ అధ్యక్షులకు, ఎమ్మెల్యేలకు ఆదేశాలు జారీచేశారు.



ఆర్టీసీ ఎన్నికల్లో టీడబ్ల్యూయూకు మద్దతు ప్రకటిస్తున్న టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్

సీఎం ఇలాఖాలోనే మహిళా సర్పంచ్‌పై వివక్ష

- రేవంత్‌రెడ్డి దళిత ప్రేమ ఎక్కడ?
- బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (విజయక్రాంతి): సీఎం రేవంత్‌రెడ్డి సొంత మండలంలోనే ఎస్సీ మహిళా సర్పంచ్‌పై వివక్ష కొనసాగుతోందని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. వంగూరు మండలానికి చెందిన సర్పంచ్ కాశమ్మ ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సీఎంకు ఉన్న అసలైన దళిత ప్రేమ ఎక్కడికి పోయిందని నిలదీశారు. ఈ మేరకు శుక్రవారం ట్విట్టర్ వేదికగా ఆర్ఎస్పీ స్పందించారు. స్పీకర్‌పై చూపిస్తున్న ప్రేమ, ఎస్సీ మహిళా సర్పంచ్‌పై ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించారు. గజ్వేల్లో చేయని నేరానికి మూడు కేసులు నమోదు చేశారని, ఇదే తరహాలో వంగూరులో జరుగుతున్న వివక్షపై సిట్ ఎందుకు ఏర్పాటు చేయడం లేదని నిలదీశారు. వంగూరులో ఇసుక అక్రమ దందా జరుగుతోందని, సీఎం ఏజెంట్‌గా ఆరోపణలు ఎదుర్కొంటున్న నరేందర్‌రెడ్డి మాఫియా విచ్చలవిడిగా వ్యవహరిస్తోందని సర్పంచ్ కాశమ్మ ఆరోపిస్తున్నారని తెలిపారు.ఈ ఆరోపణలపై ప్రభుత్వం, అధికారులు ఎందుకు స్పందించడం లేదన్నారు. వేముల వీరేశం, సీతక్క, బీర్ల ఐలయ్య, కుంభం అనిల్‌రెడ్డి, కాంక్షారెడ్డి వంటి ప్రజాప్రతినిధులు ఈ వ్యవహారంపై ఎందుకు స్పందించడం లేదని మండిపడ్డారు. వంగూరులో ఇసుక అక్రమ తవ్వకాలు సాగుతున్నాయనే ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని, వాస్తవాలను బయట పెట్టాలని డిమాండ్ చేశారు.

यूनियन बैंक ऑफ इंडिया
भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

రీజినల్ ఆఫీస్–సికింద్రాబాద్
మొదటి అంతస్తు, బంగ్లా నం. 109, కొత్త నం. 1–7–252–254, ఆక్స్‌ఫర్డ్ స్ట్రీట్, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్–500003

తాకట్టు డీడ్ క్రింద బ్యాంక్‌కు సెక్యూరిటీగా తాకట్టుపెట్టిన వాహనాల అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన

దిగువ పట్టికలో తెలిపిన ప్రకారం రుణగ్రహీత (లు)/ హామీదారు (లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు మిగులు బకాయి రాబట్టుకొనుటకు బ్యాంక్/ సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టుపెట్టబడిన/ ఛార్జ్ చేయబడిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన వాహనాలు **" ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **" అక్కడ ఏమున్నదో అదే"** మరియు ఎటువంటి అవలంబన లేని ప్రాతిపదికన **31-10-2026**న విక్రయించబడతాయని ప్రత్యేకించి రుణగ్రహీత (లు)/ హామీదారు (లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రుణగ్రహీత (లు)/ హామీదారు (లు), బకాయి మొత్తం వివరాలు, వాహనం సంక్షిప్త వివరణ, స్వాధీనతా రకం, రిజర్వుధర మరియు బయానా డిపాజిట్ కూడా దిగువ ఇవ్వబడింది.

శాఖ పేరు: లేబర్ కమిషనర్ ఆఫీస్: వివేక్‌నగర్, చిక్కడపల్లి, హైదరాబాద్–500020

రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) పేరు	రాబట్టుకొను బకాయి	వాహనం సంక్షిప్త వివరాలు		రిజర్వు ధర బయానా డిపాజిట్ బిడ్ పెంపుదల మొత్తం	బయానా దాఖలు కొరకు ఖాతా వివరాలు
		వివరాలు			
రుణగ్రహీత: శ్రీ బొడ్లపాటి సరస్వతి A/c. no. 142216520000038 హామీదారు : నిల్	మొత్తం బకాయి: 31-08-2026 నాటికి రూ. 15.80 లక్షలు మరియు తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో	తయారీ మరియు మోడల్	HYUNDAI CRETA 1.5 CRDI MT-S+ SE	Rs. 9,50,000.00 Rs. 95,000.00 Rs. 2,000.00	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లేబర్ కమిషనర్ ఆఫీస్ శాఖ A/c No: 142211980050000 IFSC: UBIN0814229
		రిజిస్టర్డ్ నం.	TS 04 FK 4999		
		నమోదిత యజమాని	బొడ్లపాటి సరస్వతి		
		ఛాసిస్ నం.	MALPB813LPM53XXXXX		
		ఇంజిన్ నం.	D4FAPM9XXXXX		
		రంగు	Abyss Black Pearl		
		తయారీ తేదీ	07/07/2023		
		రిజిస్ట్రేషన్ తేది	05/10/2023		
		మైలేజ్	1,19,279 KM		
		ఇంధనం	Diesel		

ఆస్తి తనిఖీ తేదీ & సమయం : 29–10–2026న ఉ. 10.00గం. నుండి సా. 5.00గం.వరకు (తనిఖీ కొరకు సంప్రదించండి. 9585534455)

శాఖ పేరు: బాగ్ అంబర్‌పేట్ : శివంరోడ్, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ

రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) పేరు	రాబట్టుకొను బకాయి	వాహనం సంక్షిప్త వివరాలు		రిజర్వు ధర బయానా డిపాజిట్ బిడ్ పెంపుదల మొత్తం	బయానా దాఖలు కొరకు ఖాతా వివరాలు
		వివరాలు			
రుణగ్రహీత: శ్రీ డొంకెని వేణు A/c. no. 013216120000040 హామీదారు : నిల్	మొత్తం బకాయి: 31-08-2026 నాటికి రూ. 7.50 లక్షలు మరియు తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో	తయారీ మరియు మోడల్	Maruti Wagon R VXI 5MT (MOTOR CAB)	Rs. 3,20,000.00 Rs. 32,000.00 Rs. 1,000.00	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బాగ్ అంబర్‌పేట్ శాఖ A/c No: 013211980050000 IFSC: UBIN0801321
		రిజిస్టర్డ్ నం.	TS 08 UK 3706		
		నమోదిత యజమాని	డొంకెని వేణు		
		ఛాసిస్ నం.	MA3JMTB1SPD895429		
		ఇంజిన్ నం.	K10CNC319080		
		రంగు	Superior White		
		తయారీ తేదీ	04/04/2023		
		రిజిస్ట్రేషన్ తేది	24/08/2023		
		మైలేజ్	1,39,535 KM		
		ఇంధనం	PETROL + CNG		

ఆస్తి తనిఖీ తేదీ & సమయం : 29–10–2026న ఉ. 10.00గం. నుండి సా. 5.00గం.వరకు (తనిఖీ కొరకు సంప్రదించండి. 9812088967)

శాఖ పేరు: కాచిగూడ : 3-2-844 & 844/A, బద్రుక కాలేజ్ దగ్గర, స్టేషన్ రోడ్, కాచిగూడ, హైదరాబాద్–500027

రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) పేరు	రాబట్టుకొను బకాయి	వాహనం సంక్షిప్త వివరాలు		రిజర్వు ధర బయానా డిపాజిట్ బిడ్ పెంపుదల మొత్తం	బయానా దాఖలు కొరకు ఖాతా వివరాలు
		వివరాలు			
రుణగ్రహీత: శ్రీ గండికోట శ్రీను A/c. no. 032116120000004 హామీదారు : నిల్	మొత్తం బకాయి: 31-08-2026 నాటికి రూ. 8.20 లక్షలు మరియు తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో	తయారీ మరియు మోడల్	Maruti Ertiga Smart Hybrid ZXI (O) 5MT	Rs. 7,10,000.00 Rs. 71,000.00 Rs. 2,000.00	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాచిగూడ శాఖ A/c No: 032111980050000 IFSC: UBIN0803219
		రిజిస్టర్డ్ నం.	TS 08 UK 5755		
		నమోదిత యజమాని	గండికోట శ్రీను		
		ఛాసిస్ నం.	MA3BNC72SPM7XXXXX		
		ఇంజిన్ నం.	K15CN73XXXXX		
		రంగు	Met. Magma Grey		
		తయారీ తేదీ	12/12/2023		
		రిజిస్ట్రేషన్ తేది	05/02/2024		
		మైలేజ్	1,45,213 KM		
		ఇంధనం	Petrol		

ఆస్తి తనిఖీ తేదీ & సమయం : 29–10–2026న ఉ. 10.00గం. నుండి సా. 5.00గం.వరకు (తనిఖీ కొరకు సంప్రదించండి. 9849492571)

శాఖ పేరు: జవహర్ నగర్ : ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీ, ఫేజ్–II, బాలాజీ నగర్, జవహర్‌నగర్, సికింద్రాబాద్, తెలంగాణ–500087

రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) పేరు	రాబట్టుకొను బకాయి	వాహనం సంక్షిప్త వివరాలు		రిజర్వు ధర బయానా డిపాజిట్ బిడ్ పెంపుదల మొత్తం	బయానా దాఖలు కొరకు ఖాతా వివరాలు
		వివరాలు			
రుణగ్రహీత: శ్రీ జొల్లు ప్రవీణ్ కుమార్ A/c. no. 260416520000019 హామీదారు : నిల్	మొత్తం బకాయి: 31-08-2026 నాటికి రూ. 5.10 లక్షలు మరియు తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో	తయారీ మరియు మోడల్	Maruti Suzuki Swift ZXI 5MT	Rs. 4,10,000.00 Rs. 41,000.00 Rs. 1,000.00	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జవహర్‌నగర్ శాఖ A/c No: 260411980050000 IFSC: UBIN0826049
		రిజిస్టర్డ్ నం.	TS 10 FD 7756		
		నమోదిత యజమాని	ప్రవీణ్ కుమార్ జొల్లు		
		ఛాసిస్ నం.	MBHCZCB3SNB970261		
		ఇంజిన్ నం.	K12NP1198507		
		రంగు	Fire Red		
		తయారీ తేదీ	02/02/2022		
		రిజిస్ట్రేషన్ తేది	05/12/2022		
		మైలేజ్	74,846 KM		
		ఇంధనం	Petrol		

ఆస్తి తనిఖీ తేదీ & సమయం : 29–10–2026న ఉ. 10.00గం. నుండి సా. 5.00గం.వరకు (తనిఖీ కొరకు సంప్రదించండి. 7659951680)

శాఖ పేరు: జవహర్ నగర్ : ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీ, ఫేజ్–II, బాలాజీ నగర్, జవహర్‌నగర్, సికింద్రాబాద్, తెలంగాణ–500087

రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) పేరు	రాబట్టుకొను బకాయి	వాహనం సంక్షిప్త వివరాలు		రిజర్వు ధర బయానా డిపాజిట్ బిడ్ పెంపుదల మొత్తం	బయానా దాఖలు కొరకు ఖాతా వివరాలు
		వివరాలు			
రుణగ్రహీత: శ్రీ పి. సూరిబాబు A/c. no. 260416520000028 హామీదారు : నిల్	మొత్తం బకాయి: 31-08-2026 నాటికి రూ. 8.70 లక్షలు మరియు తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో	తయారీ మరియు మోడల్	Renault Kiger RXT MT	Rs. 4,60,000.00 Rs. 46,000.00 Rs. 1,000.00	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జవహర్‌నగర్ శాఖ A/c No: 260411980050000 IFSC: UBIN0826049
		రిజిస్టర్డ్ నం.	TG 08 F 1858		
		నమోదిత యజమాని	పి. సూరిబాబు		
		ఛాసిస్ నం.	MEEHBC007P1087012		
		ఇంజిన్ నం.	B4DF424E007207		
		రంగు	Ice Cool White		
		తయారీ తేదీ	01/01/2023		
		రిజిస్ట్రేషన్ తేది	27/07/2024		
		మైలేజ్	22,404 KM		
		ఇంధనం	Petrol		

ఆస్తి తనిఖీ తేదీ & సమయం : 29–10–2026న ఉ. 10.00గం. నుండి సా. 5.00గం.వరకు (తనిఖీ కొరకు సంప్రదించండి. 7659951680)

ఇ–వేలం తేదీ/ సమయం: 31–10–2026న మ. 12.00గం. నుండి సా. 4.00గం.
బయానా దాఖలుకు చివరి తేది: 30–10–2026న సా. 4.00గం.లోగా

* బిడ్ దాఖలుకు ముందు వాహనం యొక్క కండిషన్ మరియు డాక్యుమెంటేషన్ గురించి తనిఖీ చేసుకొని మరియు సంతృప్తి చెందుట ఆసక్తిగల బిడ్డర్ల బాధ్యత. * వాహనం యొక్క మెకానికల్ కండిషన్, రోడ్డువర్తినెస్ లేదా ఓడోమీటర్ ఖచ్చితత్వం గురించి ఏ విధమైన వారంటీ లేదా గ్యారంటీ బ్యాంక్ ఇవ్వదు. బిడ్డర్లు పెండింగ్‌లో హోల్స్, బ్లాక్ లిస్టింగ్ లేదా ట్యాక్స్ ఏరియర్స్ కలుపుకుని ఆర్టీవో రికార్డులను తప్పనిసరిగా స్వతంత్రంగా పరిశీలించుకోవాలి. * కాబోరు బిడ్డరు బిడ్ దరఖాస్తుతోసహా KYC డాక్యుమెంట్లను దాఖలు చేయాలి. * వేలం రిజర్వు ధర + ఒక పెంపుదల వద్ద ప్రారంభమౌతుంది. * బిడ్డర్లు బిడ్ పెంపుదల యొక్క గుణకాలలో తమ ఆఫర్లను పెంచుకోవలెను * ఇ–వేలం ముగిసిన తరువాత అత్యధిక బిడ్డు (రిజర్వు ధరకు పైన) దాఖలు చేసిన బిడ్డరు గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడతారు. * అమ్మకం సెక్యూర్డ్ క్రెడిటార్ నిర్ధారణకు లోబడి గెలుపొందిన బిడ్డరు పేరున ఖరారు చేయబడుతుంది. * గెలుపొందని బిడ్డర్ల యొక్క బయానా వడ్డీ లేకుండా వాపసు చేయబడుతుంది. * గెలుపొందిన (H1) బిడ్డరు అమ్మకం నిర్ధారణ 15 రోజులలోగా మిగిలిన అమ్మకం ప్రొసీడ్స్ చెల్లించాలి. * నిర్దిష్ట కాలవ్యవధిలోగా మిగిలిన బ్యాలెన్స్ చెల్లించుటలో విఫలమైతే, డిపాజిట్ చేసిన అన్ని మొత్తాలు ఆటోమెటిక్‌గా జప్తుచేయుటకు దారి తీస్తుంది. అటువంటి కేసులలో బిడ్డరు వాహనం లేదా జప్తుచేయబడిన నగదుపై ఎటువంటి క్లెయిమ్ కలిగి ఉండరు. * గెలుపొందిన బిడ్డరు అతని/ ఆమె పేరున యాజమాన్యత బదిలీ కొరకు వర్తింపు స్టాంపు డ్యూటీలు/ అదనపు స్టాంపు డ్యూటీ/ బదిలీ చార్జీలు, రిజిస్ట్రేషన్ ఖర్చులు, ఫీజులు మొదలైనటువంటి అవసరమైన ఖర్చులన్నీటిని భరించాలి. * ఎవరికైన చెందిన అన్ని చట్టబద్ధ/ చట్టబద్ధం కాని బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్లు, చార్జీలు, ఫీజులు మొ॥వి చెల్లింపు పూర్తిగా గెలుపొందిన బిడ్డరుది మాత్రమే బాధ్యత. * పూర్తి చెల్లింపు తరువాత 7 రోజులలోగా రుణగ్రహీత ఖర్చుతో బ్యాంక్/ సీజర్ ఏజెన్సీ ఆవరణ నుండి వాహనాన్ని తొలగించాలి. * ఒక సారి బిడ్డరుకు వాహనం బట్వాడా చేసినప్పుడు ఏదేని ప్రమాదం, యాక్సిడెంట్ లేదా డ్యామేజ్ కొరకు బ్యాంక్ బాధ్యత వహించదు. * ఏటువంటి కారణం తెలియజేయకుండ ఏదేని దశలో మొత్తం వేలం ప్రక్రియ రద్దు చేయుటకు లేదా ఏదేని బిడ్ అంగీకరించు/ తిరస్కరించు హక్కును యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కలిగి ఉంటుంది. నియమ నిబంధనలు మార్చుటకు బ్యాంక్ హక్కును కలిగి ఉంటుంది. ఎటువంటి కారణం తెలియజేయకుండా ఇ–వేలం వాయిదా వేయు/ రద్దు చేయు లేదా నియమనిబంధనలు మార్పు పూర్తి హక్కును యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కలిగి ఉంటుంది. * అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు శాఖను సంప్రదించగలరు. లాగిన్ ఐడి & పాస్‌వర్డ్, డేటా అప్‌లోడింగ్ బిడ్ డాక్యుమెంట్స్ దాఖలు, ఆన్‌లైన్‌లో శిక్షణ/ ప్రదర్శన , ఇంటర్ సే బిడ్డింగ్ మొ.వాటిలో సహాయం కావల్సిన ఆసక్తిగల బిడ్డర్లు సంప్రదించండి: https://www.bankeauctions.com, M/s. C1 India Pvt Ltd, టెలీ: హెల్ప్‌లైన్ నం.7291981124/25/26 మొబైల్ నం.: 9948182222, శ్రీ ధరణీ కృష్ణ, హెల్ప్‌లైన్ ఇ–మెయిల్ ఐడి: dharani.p@c1india.com & support@bankeauctions.com.

తేది: 25–09–2026, ప్రదేశం: హైదరాబాద్ బ్రాంచ్ హెడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా